టాలెంట్ టెస్ట్‌లతో మంచి భవిష్యత్తు

ఎంఈఓ బుచ్చనాయక్

జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో విద్యార్థులకు మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. సోషల్ ఫోరమ్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం ఈ టెస్ట్‌లు నిర్వహించారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటారు.

శివ్వంపేట(నర్సాపూర్): స్థానికంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చనాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్‌ల వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తెలుగు మీడియం విభాగంలో మొదటి స్థానం దేవిత, వైష్ణవి, రెండో స్థానం వైష్ణవి, మూడో స్థానం నిఖిత, ఇంగ్లీష్ మీడియం విభాగంలో మొదటి స్థానం గంగోత్రి, రెండో స్థానం అజయ్, మూడో స్థానం విష్ణు్, ప్రైవేట్ పాఠశాల విభాగంలో శభాష్‌పల్లి సత్యం విద్య మందిర్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. సోషల్ ఫోరమ్ మండల ఇన్‌చార్జి సంతోష్‌కుమార్ గుప్తా, నోడల్ అధికారి సురేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయికి ఎంపిక

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఉన్నత పాఠశాలలోసాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు సంజీవ్ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల్లోని 26 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, ఇంగ్లిష్ మీడియంలో సాయిచరణ్, వేణుగోపాల్, కీర్తి ఫైజాబాద్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి, రెండు, మూడో బహుమతి సాధించగా, తెలుగు మీడియంలో శ్రావ్య, నాగరాజు చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి, రెండో స్థానాలు సాధించగా, చండూర్ పాఠశాల విద్యార్థి ప్రవళిక మూడో స్థానం సాధించింది. హెచ్‌ఎంలు వేదశ్రీ, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రతిభ కనబర్చాలి

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబర్చాలని మండల నోడల్ అధికారి వెంకటేశం అన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మోడల్ స్కూల్‌కు చెందిన ఎస్‌ఎస్‌సీ విద్యార్థులు భార్గవి ప్రథమ, సచ్చతశ్రీ రెండవ, మౌనిక మూడో బహుమతి సాధించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు విఠల్, రాజేశ్వర్, ఉపాధ్యాయులు ఆనంద్, సంతోష్, సత్యకుమార్ తదితరులున్నారు.

విజేతలకు బహుమతులు

పాపన్నపేట(మెదక్): పోటీల్లో విజేతలకు హెచ్‌ఎం మహేశ్వర్ గురువారం బహుమతులు అందజేశారు. యూసుఫ్‌పేటకు చెందిన భార్గవి, కల్పన(మల్లంపేట) ప్రథమ, బహుమతి శ్రీహర్ష, నిచిత ద్వితీయ బహుమతి గెలుపొందారు.

అల్లాదుర్గంలో.. బాలికల జెడ్పీ పాఠశాలకు చెందిన నక్షత్రకు ఇంగ్లిష్ మీడియంలో నిర్వహించి సోషల్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి, సనాకు ద్వితీయ బహుమతి, సాహితికి తృతీయ బహుమతి పొందారు. తెలుగు మీడియం టెస్ట్‌లో వైశాలి ప్రథమ, చరణ్‌కుమార్ ద్వితీయ, భార్గవికి తృతీయ బహుమతులు గెలుపొందారు. వారికి పీఆర్‌టియూ మండల అధ్యక్షుడు జనార్దన్ బహుమతులు అందజేశారు.

అల్లాపూర్ విద్యార్థినికి ప్రథమ బహుమతి

తూప్రాన్: బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టెస్ట్‌లో అల్లాపూర్ విద్యార్థిని మేఘన ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించింది. అదే పాఠశాలకు చెందిన భార్గవి తృతీయ బహుమతి సాధించింది. వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం సత్యనారాయణ, సుభాస్‌రెడ్డి, చందర్‌రావు, చంద్రారెడ్డి, వేణు పాల్గొన్నారు.


చేగుంట(తూప్రాన్): బహుమతులు అందుకున్న విద్యార్థులు

జాతీయ సమగ్రత అంశంపై పరీక్ష

చేగుంట(తూప్రాన్): జాతీయ సమగ్రతపై విద్యార్థులకు మండలస్థాయిలో టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు నీరజ పాల్గొన్నారు. ఈ పరీక్షలో ఇంగ్లిష్ మీడియంలో రేవతి మొదటి బహుమతి, ధనుష్ రెండో బహుమతి, తెలుగు మీడియంలో అశోక్ మొదటి బహుమతి, శ్రావణి ద్వితీయ బహుమతి, ప్రైవేటు పాఠశాలల విభాగంలో శ్రీప్రియ మొదటి బహుమతి, శ్రీవర్షిత రెండో బహుమతి గెలుచుకున్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): స్థానిక ఉన్నత పాఠశాలలో పోటీలలో పలువురు విద్యార్థులు రాణించినట్లు హెచ్‌ఎంలు వెంకటస్వామి, రహానా సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళ్ళకల్ ఉన్నత పాఠశాలకు చెందిన జశ్వంత్, సమ్రీన్ మొదటి స్థానం, శ్రీజకు మూడో స్థానం, మనోహరాబాద్ పాఠశాలకు చెందిన లాస్య, విష్ణువర్ధన్, రంగాయపల్లి విద్యార్థి శ్రావణి రెండో స్థానం సాధించి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.


తూప్రాన్: బాలుర ఉన్నత పాఠశాలలో..


అల్లాదుర్గం(మెదక్): అల్లాదుర్గంలో..


శివ్వంపేట(నర్సాపూర్): విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

టేక్మాల్‌లో.. స్థానిక ఉన్నత పాఠశాలలో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంగ్లిష్ మీడియంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి కిషోర్, రెండో బహుమతి రామ్ చరణ్‌కు, ఎలకుర్తి పాఠశాల విద్యార్థి నితిన్‌కు మూడో బహుమతిని, తెలుగు మీడియంలో మొదటి బహుమతి దన్నూర రోహిత్, రెండో బహుమతి ఏలకుర్తి మధులత, మూడో బహుమతి పుష్పలత దక్కించుకున్నారు. విజేతలకు హెచ్‌ఎం రాజేంద్రప్రసాద్ బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పోచయ్య, సమత తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

క్లుప్తంగా

పోచమ్మ తల్లికి ఎమ్మెల్యే పూజలు


నల్ల పోచమ్మ సన్నిధిలో ఎమ్మెల్యే సునీత

నర్సాపూర్ రూరల్: శీతల మాత నల్ల పోచమ్మ ఆలయ 8వ వార్షికోత్సవంలో భాగంగా గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, చండీయాగం, సాయంత్రం బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే సునీతా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ మండల అధ్యక్షుడు భిక్షపతి, శేఖర్, రామచందర్ కౌన్సిలర్ రామచందర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాంగ్రెస్ నేత ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్‌తో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం


బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు హెచ్‌ఎం ఉపేందర్‌రెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. ప్రధానోపాధ్యాయులుగా సంతోష్, కలెక్టర్‌గా శతిలయ, డీఈఓగా వైష్ణవి, ఎంఈఓగా అర్చన ఉపాధ్యాయులుగా నందిని, అరుణ, వెంకటస్వామి, హర్షిత, పూజ, ఫిజిక్స్ ఉపాధ్యాయుడిగా భూపాల్, రవళి ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

బాధిత కుటుంబాలకు రాజిరెడ్డి పరామర్శ


కార్యకర్త కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాజిరెడ్డి

కొల్చారం(నర్సాపూర్): ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుల కుటుంబ సభ్యులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పరామర్శించారు. చిన్నఘనపూర్ గ్రామంలో పార్టీ నాయకుడు గజబోయిన అశోక్ తండ్రి మూడు రోజుల క్రితం మరణించగా, తాండ నివాసి అయిన లంబాడి మోహన్ మరణించారు. వారిని గురువారం రాజిరెడ్డి ఓదార్చారు. పార్టీ మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, ఇతర నాయకులు ఉన్నారు.

ఉప ముఖ్యమంత్రిని కలిసిన ఎస్టీయూ నాయకులు

వెల్దుర్తి(తూప్రాన్): ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను గురువారం కలిసి ఉపాధ్యాయులు, పాఠశాలల సమస్యల గురించి చర్చించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఉపాధ్యాయ డైరీని ఆవిష్కరించారు.

నిర్మాణాలు చేపడితే చర్యలు

మనోహరాబాద్(తూప్రాన్): ఎఫ్టీఎల్‌లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా చర్యలు తప్పవని తూప్రాన్ డివిజన్ ఇరిగేషన్ డీఈ శ్రీకాంత్ హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని దండుపల్లి శివారులో మండల పరిషత్ కార్యాలయం దగ్గరలో గల ఎఫ్టీఎల్ భూమిలో అక్రమంగా మట్టిని నింపుతున్నారనే ఫిర్యాదుతో డీఈ, మండల ఇరిగేషన్ ఏఈ అనూరాధతో కలిసి ఆ భూములను పరిశీలించారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

ఎంఈఓ నీలకంఠం

కొల్చారం(నర్సాపూర్): రానున్న పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎంఈఓ నీలకంఠం సూచించారు. గురువారం ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. పలు సూచనలు చేశారు. విద్యార్థులకు టైం టేబుల్‌లో ఇచ్చిన సబ్జెక్టులను కచ్చితంగా చదివేలా ప్రోత్సహించాలని, ఉపాధ్యాయుల వారీగా అడాప్షన్ తీసుకున్న విద్యార్థులకు ఉదయం పూట తప్పకుండా ఫోన్ కాల్స్ చేయాలని ఆదేశించారు.

'గావ్ ఛలో' నిర్వహించాలి

చేగుంట(తూప్రాన్): బీజేపీ ఆధ్వర్యంలో గావ్ ఛలో కార్యక్రమం నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి కోరారు. చేగుంటలో ఆ కార్యక్రమంపై స్థానిక నాయకులకు అవగాహన కల్పించారు. అన్ని గ్రామాల్లో గావ్ ఛలో కార్యక్రమం నిర్వహించి పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. మండల శాఖ అధ్యక్షుడు భూపాల్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల హక్కుల కోసమే బీకేఎస్ కృషి

రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి


సభ్యత్వ కార్యక్రమం నిర్వహిస్తున్న బీకేఎస్ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): రైతుల హక్కుల కోసం తమ సంఘం పనిచేస్తోందని భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం నార్సింగిలో సంఘ్ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టాల్సిన పనులపై పోరాడతాం అన్నారు. మెదక్ జోనల్ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, రామ్‌రెడ్డి, సోమరాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గిరికల దుబ్బయ్య, రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

సీఐ, ఎస్ఐలకు బీఆర్ఎస్ నేతల సన్మానం

నర్సాపూర్/వెల్దుర్తి(తూప్రాన్): నర్సాపూర్ స్థానిక సీఐగా బాధ్యతలు చేపట్టిన రంగకృష్ణను మున్సిపల్ చైర్మన్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం సన్మానించారు. మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు భిక్షపతి, బాల్‌రెడ్డి, నగేశ్, ఆంజనేయులుగౌడ్, దావుద్ తదితరులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరి సహకారం అవసరమని, ప్రజలు, నాయకులు తమ సహకారం అందించాలన్నారు. అదేవిధంగా వెల్దుర్తి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన నవతను ఎంపీపీ స్వరూప తన చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ప్రజాప్రతినిధులు వెంకటలక్ష్మి, ప్రీతి, భూమయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావోపై అవగాహన


విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న రమేశ్

కొల్చారం(నర్సాపూర్): జూనియర్ కళాశాల విద్యార్థినులకు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మిషన్ శక్తి ఫైనాన్షియల్ లిటిల్ రమేశ్ పాల్గొని మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాలు, గృహహింస, వరకట్న వేధింపులు, బాలికల అక్రమ రవాణా వంటి వాటినుంచి రక్షణ పొందేందుకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో 181, 1098, 100 టోల్ ఫ్రీ నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రొజెక్టర్ ద్వారా ఫోక్సో యాక్ట్ 2012, చైల్డ్ మ్యారేజ్ గురించి వీడియో ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యతిరాజవల్లి, జెండర్ స్పెషలిస్ట్ నాగమణి, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఈజీఎస్ పనులు సక్రమంగా చేపట్టాలి

పెద్దశంకరంపేట(మెదక్): గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను సక్రమంగా చేపట్టాలని ఎంపీడీఓ రఫీఖ్‌ఉన్నీసా ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులకు సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పనులు, నర్సరీల నిర్వాహణ, గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలనపై పలు సూచలిచ్చారు. మొక్కలు ఎండిపోకుండా చూడాలని, ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ విఠల్‌రెడ్డి, ఇన్‌చార్జి ఈజీఎస్ ఏపీఓ నవాజుద్దీన్ తదితరులున్నారు.

ప్రజాసేవతోనే గుర్తింపు

ఎంపీపీ, జెడ్పీటీసీ

గ్రామ పంచాయతీల పాలకమండలి సభ్యుల పదవీకాలం ముగియడంతో జిల్లావ్యాప్తంగా గురువారం సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

కొల్చారం(నర్సాపూర్): ప్రజాసేవతోనే గుర్తింపు లభిస్తుందని, పదవులు లేకున్నా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులోఉండాలని ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల పేర్కొన్నారు. రైతు వేదికలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామ అభివద్ధి కోసం ఇప్పటి వరకు నిధులు ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి తమను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, తహసీల్దార్ గఫర్ మియా, డిప్యూటీ తహసీల్దార్ నాగ వర్ధన్, ఏపీఓ మహిపాల్ రెడ్డి, ఎస్ఐ గౌస్, ఎంపీటీసీ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్‌లో.. మండల పరిధిలోని గన్యాతండా, అంతారం గ్రామాల పాలకమండలి సభ్యులను పంచాయతీ కార్యదర్శులు నిర్మల, రవిశంకర్ ఘనంగా సన్మానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన పంచాయతీలను అభివృద్ధి చేసిన ఘనత పాలకవర్గ సభ్యులదే అన్నారు. సర్పంచ్‌లు శంకర్‌నాయక్, అశోక్‌గౌడ్, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మదన్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి

కౌడిపల్లి(నర్సాపూర్): మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి సహకారంతో కౌడిపల్లిని అన్నిరంగాలలో అభివృద్ధి చేశామని మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, వార్డు సభ్యులు తిరుమలేశ్, రాజు, సరిత, కలమ్మ, కొమురమ్మ తదితరులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

నిజాంపేటలో.. మండల పరిధి నగరం గ్రామానికి చెందిన పంచాయితీ పాలకవర్గాన్ని గ్రామ కార్యదర్శి చంద్రహాస్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల నుంచి గ్రామం అభివృద్ధి చెందడానికి పాలకవర్గం ఎంతో కృషి చేశామన్నారు. పాలకవర్గానికి మెమొంటోస్ అందజేశారు. సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ సత్తవ్వ, వార్డు సభ్యులు రమేశ్, మంగ్య, కృష్ణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్‌లో.. గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు సన్మానించారు. ఎంపీపీ చింత స్వప్నరవి, ఎంపీటీసీ నిమ్మ వాణిరమేశ్, మాజీ సర్పంచ్ వరలక్ష్మి, నాయకులు సలీమ్‌లు సర్పంచ్ నాయికోటి సుప్రజా భాస్కర్‌కు శాలువా వేసి గజమాలతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ వార్డు సభ్యులకు, పంచాయతీ సిబ్బందికి తదితరులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈఓ కమలాబాయి, ఉప సర్పంచ్ ప్రమీల తదితరులు ఉన్నారు.

వెల్దుర్తిలో.. సర్పంచ్ పదవులు ముగిసిన ప్రజాప్రతినిధులకు ఎంపీపీ స్వరూప ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పదవి కాలం చేపట్టి అందరితో కలిసి మెలిసి తిరిగి గ్రామాలభివృద్ధికి పాటుపడ్డారని కొనియాడారు. అనంతరం వారిని సన్మానించి, మెమొంటోలు అందజేశారు. ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఎంపీఓ విష్ణువర్, పలువురు ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చేగుంటలో.. మండలంలోని చిన్నశివునూర్ పాలకవర్గానికి అంగన్‌వాడీల ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు. సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను గురించి ప్రశంసించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త మాధవి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చేసిన పనులే గుర్తింపునిస్తాయి

చిన్నశంకరంపేటలో.. కార్యదర్శి సంతోశ్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులను శాలువతో సత్కరించారు. ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌గా ఐదేళ్లలో చేసిన పనులు సంతృప్తినిచ్చాయన్నారు. మెదక్ ఎమ్మెల్యే ద్వారా రూ.50 లక్షల నిధులు మంజూరు చేయించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జీవన్, వార్డు సభ్యులు ఉన్నారు. అలాగే జంగరాయి, సూరారం, ఎస్.కొండాపూర్, టి.మాందాపూర్ గ్రామాలలో పాలకవర్గం సభ్యులను అధికారులు సన్మానించారు.


కొల్చారం(నర్సాపూర్): పాలకవర్గ సభ్యుల సన్మానం..


నిజాంపేట(మెదక్): నగరం గ్రామంలో..


టేక్మాల్(మెదక్): సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం


కాడిపల్లిలో..

ప్రజల ముంగిట్లో కాంగ్రెస్ పాలన


మెదక్ ఎమ్మెల్యే రోహిత్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్

పాపన్నపేట(మెదక్): ప్రజల ముంగిట్లో కాంగ్రెస్ పాలన ఉంటుందని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని ఎల్లాపూర్, పొడిచన్‌పల్లి, రాజ్యా తండా, లక్ష్మీనగర్, యూసుప్‌పేట, కుర్తివాడ, దౌలాపూర్, రాజ్యాతండా గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించి, కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము ప్రజల ముంగిట్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని ఎమ్మార్వో లక్ష్మణ్ బాబుపై అసహనం వ్యక్తం చేశారు. పొడిచన్‌పల్లి పాఠశాలలో మరుగుదొడ్లు, ఎల్లాపూర్‌లో ప్రహరీ నిర్మిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప తదితరులు ఉన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అల్లాదుర్గం(మెదక్): రోడ్డు దాటుతుండగా అతి వేగంగా వచ్చి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన అల్లాదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని ముస్లాపూర్ గ్రామ శివారులో 161 జాతీయ రహదారిపై గురువారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాదుర్గం గ్రామానికి చెందిన కప్పర బేతయ్య(35) కొంతకాలంగా కుటుంబంతో ముస్లాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్నాడు. రాత్రి ముస్లాపూర్ వద్ద జాతీయ రహదారి దాటుతుండగా వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


బేతయ్య(ఫైల్)

దశదిన కర్మకు వెళ్లి..

చెరువులో మునిగి వ్యక్తి మృతి

తూప్రాన్: చెరువులో పడి మృతి చెందిన ఘటన మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. కిష్టాపూర్ గ్రామానికి చెందిన పిట్ల వెంకటయ్య పది రోజుల క్రితం చేపల వేటకు హల్దీ వాగులోకి వెళ్లి మృతి చెందాడు. వెంకటయ్య దశదిన కర్మను గురువారం కుటుంబ సభ్యులు నిర్వహించారు. కార్యక్రమానికి అదే గ్రామానికి చెందిన కులస్తులు గ్రామ సమీపంలోని చెరువులోకి స్నానానికి వెళ్లారు. చిన్నపిట్ల బాలేశ్(34) స్నానానికి చెరువులోకి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి చనిపోయాడు. గమనించిన గ్రామస్తులు చెరువు నుంచి బాలేశ్‌ను బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.

ప్రమాదవశాత్తు టాటాఏస్ ఆటో బోల్తా

- పలువురికి గాయాలు

టేక్మాల్(మెదక్): ప్రమాదవశాత్తు టాటాఏస్ వాహనం బోల్తా పడిన ఘటన టేక్మాల్ మండలంలోని కుసంగి గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాపన్నపేట మండలం గాంధారిపల్లి గ్రామానికి చెందిన 14 మంది మహిళలు, ఇద్దరు పురుషులు టాటాఏస్ వాహనంలో అందోల్ మండలం రాంసానిపల్లి గ్రామానికి నాటు వేయడానికి వచ్చారు. పని ముగించుకొని రాత్రి ఇంటికి వెళ్తుండగా మండలంలోని కుసంగి గ్రామ సమీపంలో వాహనం ప్రమాదవశాత్తు బోల్తా పడింది. అందులో ఉన్న సావిత్రీ, గంగమణి, విఠల్‌లకు తీవ్ర గాయాలు కాగా, పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


బోల్తా పడిన ఆటో

సంక్షిప్త వార్తలు

◆ **దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి**

మెదక్ కలెక్టరేట్: జిల్లాలోని దివ్యాంగులు సదరం క్యాంపులో పాల్గొనేందుకు ప్రభుత్వం తేదీలు ప్రకటించినట్లు జిల్లా వైద్యాధికారి చందునాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చ్ నెలలకు సంబంధించిన తేదీల సమాచారం మీసేవలకు అందజేశామని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

◆ **బాల కార్మికులకు పునరావాసం**

జిల్లా సంక్షేమ శాఖాధికారి బ్రహ్మాజీ

మెదక్ కలెక్టరేట్: జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జనవరి 1 నుండి 31 వరకు నిర్వహించిన ఆపరేషన్ స్మైల్–10 కార్యక్రమంలో 80 మంది బాల కార్మికులను గుర్తించి పునరావాసం కల్పించినట్లు జిల్లా సంక్షేమ శాఖాధికారి బ్రహ్మాజీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మరో 29 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులను గుర్తించి వారి తల్లితండ్రులు వచ్చే వరకు బాల సంరక్షణ గృహంలో ఉంచినట్లు తెలిపారు.

◆ **కస్తూర్బా పాఠశాలకు స్థల పరిశీలన**

నిజాంపేట(మెదక్): నిజాంపేటలో కస్తూర్బా పాఠశాల నిర్మాణం కోసం తహసీల్దార్ సురేశ్‌కుమార్ స్థలాన్ని పరిశీలించారు. గురువారం గ్రామ శివారులోని సర్వే నెం.658లో స్థలాన్ని కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట సర్వేయర్ ప్రశాంత్, ఆర్ఐ గంగాధర్ గౌడ్ ఉన్నారు.